

Aide à l'Enfance de l'Inde et du Népal

apmas 20 Years of Journey Empowered Communities

# ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ (ఎపిమాస్) పాడి పంటలు

ప్రియమైన రైతులారా,

వ్యవసాయం మరియు పాడి పరిశ్రమ, వాతావరణ మార్పులు పరముగా అతిసున్నితమైవి మరియు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైనవి. ప్రస్తుత వాతావరణ మార్పులు కారణంగా వరుస కరవులు, భారీ వర్షాలు, తుఫానులతో కూడిన విపరీత వాతావరణ పరిస్థితులు గమనిస్తున్నాము. వాతావరణంలో వస్తున్న ఈ మార్పుల కారణంగా రైతులు అనేక వడిదోడుకులను ఎదుర్కొంటున్నారు. వీటిమూలంగా, పంటలు సరిగా పండక పోవడం మరియు చీడ పీడల ఉదృతి ఎక్కువైంది. పశుగ్రాస సాగులో తీవ్రమైన సందిగ్ధత ఏర్పడింది.

## రాయలసీమ రైతులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలు:

### వ్యవసాయంలోని సమస్యలు

- వరస కరువులు వల్ల భూగర్భ జలాలు ఇంకిపోవటం
- పంట భూములు తగ్గిపోవటం, పచ్చికబయళ్ళు అంతరించిపోవడం
- వుమ్మడి భూములు అంతరించిపోవడం, ధరలలో అస్థిరత
- విపరీతమైన చీడ పీడల వలన రైతులు నష్టాలకు గురికావడం
- ఈ విధంగా ఆర్ధికంగా నష్ట పోవడం

### వ్యవసాయంలోని సమస్యలు పాడి పారిశ్రమలోని సమస్యలు

- పశుగ్రాస కొరత, తక్కువ నాణ్యత గల పాల ఉత్పత్తి
- వ్యాధులు రావడం వలన దూడలు అధికంగా మరణించుట
- త్రాగునీటి కొరత మరియు నాణ్యమైన దున్నలు తక్కువగా లభించుట
- మేత భూముల కుదింపు మరియు పశు సంపద తగ్గిపోవుట
- వేసవికాలంలో పశుగ్రాసాన్ని అధిక ధరలకు దిగుమతి చేసుకోవడం,
- తక్కువ ధరలకే తమ పశువులను అమ్ముకోవడం మళ్ళీ వర్షాకాలం లో అధిక ధరలకు కొనడం జరుగుతుంది

ఫలితంగా రైతులు విపరీతమైన వ్యయ ప్రయాసలకు గురి అవుతున్నారు మరియు వలస పోవడం అధిక మవుతున్నాయి. మారుతున్నా ఆహార అలవాట్ల వల్ల పురుషుల్లో, స్త్రీలలో మరియు చిన్న పిల్లల్లో దాటు లోపలు సహజంగా కనపడుతున్నాయి, ఇవి దీర్ఘకాలిక రోగాలకు పప్రారంభం కావటానికి కారణమవుతున్నాయి. పోషక ఆహార లోపం అనేది మన దేశం ఎదుర్కుంటున్న అతి ముఖ్యమైన సమస్యలలో ఒకటి. 15- 49 సంవత్సరాల వయసుగల 70 శాతం గర్భిణులు మరియు 75 శాతం మహిళల్లో రక్తహీనత ఉందని 2000 లో జరిపిన సర్వే గణాంకాల ద్వార తెలిసినది. ఆహారములో ఇనుప ధాతువు లోపించుట వలన ప్రసవ సమయంలో అధికంగా తల్లిమరణాలు, గర్భసంచి పెరుగుదల ఆగిపోవుట, చిన్నపిల్లల్లో పోషకాహార లోపం మరియు దీర్ఘకాలిక వ్యాధులు సంభవించుచున్నవి.

పైన తెలిపిన సమస్యలు దృష్టిలో పెట్టుకొని, మనుషులలో పోషక ఆహార కొరత అధికమిస్తూ పశువులకు నాణ్యమైన మేత అందించుటకు వ్యవసాయంలో, ప్రత్యేకించి చిన్నమతాల పొలాల్లో ఉత్పాదన పెంపుదల ద్వారా మాత్రమే సమస్యల పరిష్కారం సాధ్యం. మొత్తంమీద వ్యవసాయ ఉత్పాదన పెరుగుదల మరియు పశుగ్రాస అభివృద్ధి ద్వారా ఆహార మరియు పశుగ్రాస భద్రత సాధించగలం. ఈ ఉద్దేశంతో పాడి పంటలు ప్రాజెక్టు చిత్తూరు జిల్లాలోని కురబలకోట మరియు వాల్మీకిపురము (వాయల్పాడు) మండలాల్లో AEIN లక్సెమ్బర్గ్ సంస్థ వారి సహకారంతో ఈ ప్రాజెక్టు 4 సంవత్సరాలు అమలు చేయబడు చున్నది.

### లక్ష్యం:


మహిళలు మరియు యువతను దృష్టిలో పెట్టుకొని, సుస్థిర వ్యవసాయం మరియు ప్రత్యామ్నాయ జీవనోపాదుల ద్వారా చిన్నకారు, సన్నకారు రైతులు ఆహార మరియు పశుగ్రాస భద్రత సాధించాలనేది ప్రాజెక్టు యొక్క ఉద్దేశం.

### నిర్దిష్ట లక్ష్యాలు:

1. గృహస్థులకు ఆహార భద్రతను పెంచడానికి సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం.
2. పశువులకు పశుగ్రాసం భద్రతను నిర్ధారించడానికి పశుగ్రాసం వనరుల స్థావరాన్ని ప్రోత్సహించడం మరియు మేతగడ్డి వనరులను అభివృద్ధి చేసుకుంటాము

## ప్రాజెక్టులో చేపట్టే కార్యక్రమాలు:

### I. సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులు:



i. నవధాన్య సాగువిధానము: తొమ్మిది నెలలపాటు భూమిని పంటలు తో కప్పి ఉంచే విధానం. ఈ విధానం కరువును జయించడానికి ఉపయోగపడుతుంది. వర్షాధార పంటలతో అన్ని కాలాల్లో పంటలతో కప్పి వుంచి, తద్వారా భూమి లోని తేమను, భూసారాన్ని నూటికి నూరు శాతం పంటలకు ఉపయోగించుకునే విధానం. ఈ విధానం లో బహుళ పంటలను అక్కిడి పంటలు, కొసరు పంటలు మేర పంటలుగా సాగు చెయ్యడం జరుగుతుంది. ఈ విధానం వలన మనుషులకు కావలసిన పోషకాహారంతో పాటు పశువులకు అవసరమైన పశు గ్రాసం కూడా లభ్యమవుతుంది. ఈ విధానంలో తృణధాన్యాలు, పప్పు జాతులు, కూరగాయలు మరియు నూనె గింజలు కూడా పండించడం జరుగుతుంది. ఈ విధానంలో కేవలం వర్షాధారంతోనే సాగు చెయ్యవచ్చు. బహుళ పంటలు పండించడం వలన ఒక పంట నష్టపోయిన ఇంకో పంట ద్వారా రైతులు ఆదాయాన్ని పొందవోచ్చు.

ii. పెట్టుబడిలేని సహజ సస్య రక్షణ విధానం: చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయ పెట్టుబడులులో 30% పురుగుమందులు, ఎరువులు పైనే ఖర్చు పెడతారు. రసాయనిక ఎరువులను అధికంగా వినియోగించడం వలన కూడా చీడ పీడల ఉధృతి పెరుగుతుంది. రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగంలో మన రాష్ట్రము దేశం లోనే ముందు వరసలో వుంది. పురుగు మందులు అధికంగా వినియోగించడం వలన మానవాళికి సమస్త జీవావరణానికి హాని కలుగుతుంది. సహజ సస్యరక్షణ విధానంలో పురుగు మందులు, రసాయనిక ఎరువు మందులను ఉపయోగించ కుండా సాగు చెయ్యడం జరుగుతుంది. ఈ విధానంలో సేంద్రియ ఎరువులు, కాషాయాలు వినియోగించడం జరుగుతుంది. భూమిని, చీడ పీడలను అర్ధం చేసుకోవడం ద్వారా వ్యవసాయం చెయ్యడం ద్వారా రసాయనిక ఎరువులు, పురుగు మందులు వినియోగం తగ్గించుకోగలుగుతారు.





iii. చిరుధాన్యాల సాగును ప్రోత్సహించుట మరియు విధాన ప్రక్రియ (ప్రాసెసింగ్) చేపట్టుట: వర్షాభావాన్ని తట్టుకోవడంలో చిరుధాన్యాలుకు మించిన పంటలు లేవు. వీటిలో పోషకాలు మెండుగా ఉంటాయి మరియు పశు గ్రాసం కూడా లభిస్తుంది. చిరుధాన్యాలు పండించడం తోబాటు, వాటి ఉపయోగాన్ని పెంచడం కొరకు చిరుధాన్యాల ఆహార మేళాలు కూడా ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో చిరుధాన్యాల వినియోగానికి వున్న ఒక ముఖ్యమైన సమస్య. దానికి కారణం చిరుధాన్యాలతో వంటలు ఏవిధంగా చెయ్యాలో తెలియకపోవడం. ఈ కార్యక్రమంలో భాగంగా ఆహార మేళాలను ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది. చిరు ధాన్యాలతో వంటలుపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలలో ఒకటి.



iv. జీవవనరుల కేంద్రాలను ఏర్పాటు చేయుట: రైతులకు నాణ్యమైన సేంద్రియ ఎరువులు, కాషాయాలు ను సరైన సమయం లో జీవ వనరుల కేంద్రం ద్వారా అందించడం జరుగుతుంది. రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం నిర్మూలించడం ప్రధాన ఉద్దేశం. ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, వివిధ కషాయాలు, సమగ్ర సస్యరక్షణ పరికరాలు జీవ వనరుల కేంద్రం ద్వారా అందించడం జరుగుతుంది.



v. రాగిపంటలో గుళి/శ్రీ సాగు పద్ధతిని ప్రోత్సహించుట: సంప్రదాయ వెదజల్లే విధానంలో కాకుండ, గుళి విధానంలో రాగి పంటను, కూరగాయలను పండించి అధిక దిగుబడి సాధించే పద్ధతి రైతులకు శిక్షణ మరియు కావలసిన విత్తనం ఇవ్వడం జరుగుతుంది

## II. పశుగ్రాసం భద్రత పద్ధతులు:

i. సామూహిక భూముల్లో, చెరువు ఆయంలో, గుట్టలులో, వ్యక్తిగత భూముల్లో పశుగ్రాసం అభివృద్ధి చేయుట: దీని ద్వారా పశు గ్రాస కొరతను నివారించడమ్. పశు గ్రాస వనరులను గ్రామాలలో అభివృద్ధి చేయడం ద్వారా పశు గ్రాస ఉత్పత్తిలో గ్రామా స్థాయిలో స్వాలంబన సాధించవచ్చు.



ii. సైలేజ గడ్డి తయారుచేయుట మరియు నిలువచేయు యూనిట్ల ఏర్పాటు: సైలేజ గడ్డిని తయారుచేయడంపై రైతులకు శిక్షణ చేయబడును. ఎండు గడ్డిని సైలేజ్ రూపంలో నిల్వ చేయడం వలన వేసవిలో పశువులకు నాణ్యమైన పోషక విలువలుతో కూడిన పశు గ్రాసాన్ని అందించవొచ్చు. పశువులకు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించవచ్చు.



iii. నేటి బాలలే రేపటి పౌరులు: పాఠశాల విద్యార్థులకు వ్యవసాయం గురించి, పోషకాహారం గురించి, పశు పోషణ గురించిన అవగాహనా ఎంతైనా అవసరం. పాఠశాల విద్యార్థులు కుటుంబ ఆహార అలవాట్లలో మార్పు తీసుకురావడంలో చురుకైన పాత్ర పోషిస్తారు. ఈ కార్యక్రమం లో పాఠశాలల విద్యార్థులకు ఆహారం మరియు పశుగ్రాస భద్రత, సుస్థిర వ్యవసాయం గురించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. సుస్థిర వ్యవసాయంపై పోటీపరీక్షలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరుగుతుంది. పండ్ల మొక్కలు, పశుగ్రాస మొక్కలను పాఠశాలల ఆవరణలలో నాటించడం మరియు వాటి సంరక్షణ చేయడం. పాఠశాల విద్యార్థులును సామూహిక ఖాళీ ప్రదేశాల్లో " పచ్చిక బయల్లు " పెంచుట, పాఠశాల ఆవరణలో పండ్ల తోటల పెంపకం వంటి కార్యక్రమాలలో పాల్గొనేటట్లు చూడడం జరిగితుంది.

iv.పరపతులు మరియు అనుసంధానాలు: వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో రైతులకు అవసరమైన సైలేజ్ గడ్డి, విత్తనాలు, టార్పలిన్ పట్టాలు, డ్రిప్పు వంటివి అందే టట్టు చూడడం జరుగుతుంది

### కీలకమైన ఫలితాలు

1. జీవ ఎరువులు మరియు జీవ పురుగుమందులు (కషాయాలు) తయారుచేయు నైపుణ్యాలను రైతు గ్రూపులలో పెంపొందించుట
2. ప్రాజెక్టు కార్యక్రమాలు ప్రత్యక్షంగా (నేరుగా) 1400 రైతులకు, పరోక్షంగా 3000 రైతులకు చేరాలి (ప్రధానంగా చిన్నకారు, సన్నకారు, పాడిరైతులు మరియు గొర్రెలపెంపకందార్లు. మహిళలు మరియు యువత పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరణ)
3. సుస్థిర వ్యవసాయ విధానాలను 700 రైతులు 500 ఎకరాలలో ఆచరించుట/అమలుచేయుట
4. చిరుధాన్యాలు మరియు పప్పుదినుసుల పంటలను 840 రైతులు సాగుచేయుట
5. ముఖ్యంగా 3 రకాల పశుగ్రాసాన్ని 1050 రైతులు సాగుచేయుట
6. "పోషక తోటలను" 1000 కుటుంబాలు వారి పెరట్లో లేక పొలంలో అభివృద్ధి చేయుట
7. సుమారుగా 10 పాఠశాల విద్యార్థులు తయారుచేసిన 30,000 " విత్తన బంతులు " ద్వార సామూహిక ఖాళీ ప్రదేశాల్లో " పచ్చిక బయల్లు " పెంచుట

ఈ ప్రాజెక్ట్ ద్వారా, రైతులు అందరూ దీర్ఘకాలంలో సుస్థిరమైన మార్గంలో లబ్ది పొంది, ఆర్థికంగా దృఢపడి మంచి భవిష్యత్తు కోసం ఆహారం మరియు పశుగ్రాసం భద్రతను సాధించగలుగుతారు. దీని ద్వారా జాతి ప్రగతికి ఎంతో దోహదపడుతుంది.

మరింత సమాచారానికై క్రింది ఉన్న చిరునామాను సంప్రదించగలరు :


**కురబలకోట విమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్స్ (మాక్స్ లిమిటెడ్ )**
జంగాలపల్లి, కడప మెయిన్ రోడ్డు,
అంగళ్ళు పోస్టు, కురబలకోట మండలం,
చిత్తూరు జిల్లా - 517350
ఫోన్: 6302408917

**వాల్మీకిపురం ఫార్మర్ ప్రొడ్యూసర్స్ (మాక్స్ లిమిటెడ్)**
పాత సొసైటీ బిల్డింగ్, బైపాస్ రోడ్డు
వాల్మీకిపురం మండలం
చిత్తూరు జిల్లా - 517299
ఫోన్: 9398364218

**మహిళా అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయం**
ప్లాట్ నెంబర్: హెజ్ 11 & 12,
తానేషనగర్, మణికొండ
హైదరాబాద్ - 500089
ఫోన్: 08413403118 /19/20